APMUL003-48/01/1/2006-TC December 2007

## ఖుర్‌ఆన్ ప్రచురణ కొరకు విన్నపం

అల్లాహ్ దయవల్ల అనువాదం, వ్యాఖ్యానాల రూపంలో, తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో 30 భాగాలుగా ఖుర్‌ఆన్ ప్రచురించడం జరిగింది. ఇప్పుడు ఈ 30 భాగాలను ఒకే సంపుటంలో చేర్చవలసి ఉంది. తెలుగు భాషలో ఖుర్‌ఆన్ ఒకే సంపుటం గల 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. ఉర్దూలో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది, ఇంగ్లీషులో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. వీటిలో ఒక భాగం ప్రచురించడానికి 20,000 ఖర్చు అవుతుంది. 30 మంది కలిస్తే తెలుగు భాషలో, ఒకే సంపుటంలో ఖుర్‌ఆన్ మొత్తం ప్రచురించడం సాధ్యం అవుతుంది. ఇది సదఖె జారియగా పరిగణించ బడి ఎల్లప్పుడు పుణ్యం లభించే మార్గంగా ఏర్పడుతుంది. ఈ సదావకాశాన్ని వినియోగించుకోవలసిందిగా విన్నవించుకుంటున్నాము.

**ALFURQAN BOOK DEPOT**
**& GENERAL STORE**
Near Ahlehadees Mosque, S.Muhalla,
Khaleelpura, Karimnagar - 505 001. (A.P.)
Prop. S.K.A. RAHEEM (Farhan)
**Cell: 9966563191**

మా వద్ద ఖుర్‌ఆన్ అనువాదం,
ప్రామాణిక వ్యాఖ్యానాలు 30 విడిభాగాల రూపంలో లభిస్తున్నాయి.

| | |
|---|---|
| **తెలుగు 30 భాగాలు -** | **రూ. 300/-** |
| **ఉర్దూ 30 భాగాలు -** | **రూ. 300/-** |
| **ఇంగ్లీష్ 30 భాగాలు -** | **రూ. 400/-** |

Contact Address :-
**FIKRE AKHIRATH**
(TELUGU MONTHLY)
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

Rs.10/-

Printed at:
Front Line Printers 3.No. 276, Sai Krupa Market, Mahboob Mansion, Malakpet, Hyd. (A.P.)

K2224/PRESS 5B/105/06-07



మాస పత్రిక

# ఫిక్రె ఆఖిరత్

(పరలోకచింత)

# FIKRE AKHIRATH

**Monthly Magazine**

فکرآخرت

Reg. No. 2164

**చీఫ్ ఎడిటర్**

**ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు**

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ
9866752878

ప్రకాశకులు

**ఇదారా ఫిక్రె ఆఖిరత్**

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

## జుల్‌హిజ్జహ్ మాస శుభాలు ప్రత్యేకతలు :-

الحمد لله رب العالمين والصلوٰة والسلام على رسوله الأمين

శుభాల నెల అయిన జుల్‌హిజ ఇస్లామీయ నెలలలో చివరి నెల. ఈ శుభాలనెల గురించి ఖుర్‌ఆన్, హదీసులలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. కాని ముస్లిములు ఈ నెల ప్రారంభదినాలను ఖుర్బానీ ఏర్పాట్లలో గడుపుతూ ప్రార్థనలకు, ఆరాధనలకు దూరంగా ఉంటారు.

**ఖుర్‌ఆన్ హదీసులలో ఉన్న జుల్‌హిజ్జ్ ప్రత్యేకతలు :-**

وَالْفَجْرِ ۙ وَلَيَالٍ عَشْرٍ ۙ

ఉదయం సాక్షిగా, పది రాత్రుల సాక్షిగా (అల్ ఫజ్ర్ - 1 -2)

1. హజ్ ఆదేశాలను ప్రత్యేకంగా పేర్కొంటూ అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు :-

وَاذْكُرُوا اللّٰهَ فِيْٓ اَيَّامٍ مَّعْدُوْدٰتٍ

2. లెక్కకు కొన్ని రోజులు అల్లాహ్‌ను స్మరించండి. (అల్‌బఖరహ్ - 203)

అంటే వెన్నెలరాత్రులు 13,14,15లను సాధ్యమైనంత వరకు అధికంగా అల్లాహ్ ధ్యానంలో గడపాలి.

لِيَشْهَدُوْا مَنَافِعَ لَهُمْ

3. వారుతమ కొరకు ఇక్కడ ఉంచబడిన ప్రయోజనాలను చూసుకోవాలని (అల్‌హజ్జ్ - 28)

అంటే వెన్నెలదినాలలో అల్లాహ్‌ను స్మరిస్తూ ఉండాలి.

4. **అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర) ఉల్లేఖన :-** ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు :- ఈ పదిదినాలలో చేసే సత్కార్యాలు ఇతర దినాలలో చేసే ఎటువంటి సత్కార్యాలు కంటేనూ అల్లాహ్‌కు ఎంతో ఇష్టం, దానికి ప్రవక్త (స) అనుచరులు "దైవ మార్గంలో జిహాద్ కంటేనా! అని విన్నవించుకున్నారు అప్పుడు ప్రవక్త (స) అవును దైవమార్గంలో జిహాద్ కంటేనూ ఈరోజుల్లో సత్కార్యాలకు గొప్ప పుణ్యం లభిస్తుంది. అయితే దైవ మార్గంలో జిహాద్‌కు వెళ్ళి తన ధనాన్ని, ప్రాణాన్ని త్యాగం చేసిన వ్యక్తి తప్ప అని సమాధానం ఇచ్చారు. (బుఖారీ)

**ముస్లిమ్ సోదర సోదరీమణులారా!** ఈ హదీసును అనేకసార్లు చదవండి. జుల్‌హిజ్జహ్ మాస ప్రత్యేకతలను గురించి ఆలోచించండి, ఈకారణం—నే ఇమామ్ ఇబ్నెఖయ్యిమ్ మరియు ఇతరధార్మిక పండితులు ఈనెలలోని ప్రారంభ పదిదినాలు

రమజాన్ నెల ప్రారంభ పది దినాలకంటేనూ గొప్పవిగా అభిప్రాయపడ్డారు అయితే రమజాన్ నెల చివరి పది రాత్రులు రాత్రులన్నిటికంటే శ్రేష్టమైనవి. వాస్తవం ఇలా ఉంటే ఈరోజుల్లో ధానధర్మాలు, ఖుర్ఆన్ పఠనం, అదనపు (నఫిల్) రోజాలు ఇంకా ఇతర సత్కార్యాలూ చేస్తూ ఉండాలి. సాధ్యమైనంత అధికంగా తక్‌బీర్లు పఠిస్తూ ఉండాలి. ఈ దినాల్లో అత్యధికంగా ఆరాధనలో నిమగ్నమయి ఉండాలి. ఎందుకంటే మన కర్మ పత్రాల్లో వాటి పుణ్యం లిఖించబడటానికి.

<u>అరఫహ్ దినపు రోజా :–</u> అరఫహ్ దినానికి చాలా గొప్ప ప్రత్యేకత ఉంది. అరఫహ్ లభిస్తే హజ్ లభించినట్టే. అరఫహ్ లభించనివారు హజ్‌లభించనట్టే సంవత్సరంలోని అన్ని దినాల కంటే ఈదినం నాడే షైతాన్ చాలా విచారిస్తాడు, నిరాశకు గురవుతాడు ఈ పవిత్ర దినం నాడే అల్లాహ్ (త) అనేక మంది ముస్లిమ్ పాపాత్ములకు నరక విముక్తి ప్రసాదిస్తాడు మొదలైనవి. అంతే కాక మరో ముఖ్య విషయం ఏమిటంటే ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. అరఫహ్‌నాడు ఉపవాసం పాటించడంవల్ల వెనుకటి, రాబోయే అంటే 2 సంవత్సరాల పాపాలు క్షమించబడతాయి. (ముస్లిమ్, తిర్‌మిజి)

చూసారా! ఒక అదనపు (నఫిల్) ఉపవాసానికి (రోజా)కి ఎంత గొప్ప ప్రతిఫలమో! అందువల్ల అరఫహ్ నాడు తప్పకుండా ఉపవాసం పాటించాలి. అయితే హాజీ మాత్రం అరఫహ్‌నాడు ఉపవాసం పాటించనక్కర్లేదు.

## ఖుర్‌బానీ వివరాలు

ఖుర్‌బానీ ఇబ్రాహీమ్ (అ), ఇస్మాయీల్ (అ)ల గుర్తుకుచిహ్నం,

وَفَدَيْنٰهُ بِذِبْحٍ عَظِيْمٍ

**మేము ఒక పెద్ద ఖుర్బానీని పరిహారంగా ఇచ్చి ఆబాలుణ్ణి విడిపించాము.**

(అస్సాఫ్ఫాత్ - 107)

ఖుర్‌బానీ సున్నతె ముఅక్కద, షరీ అత్తులో ఖుర్‌బానీకి సంబంధించిన విషయాలను గురించి ప్రస్తావించడం జరిగింది. వీటిని గుర్తుంచుకోవాలి.

**1. ఉమ్మెసల్మా (ర) ఉల్లేఖన :–** ప్రవక్త(స) ఇలా ఉపదేశించారు. "మీలో ఖుర్‌బానీ ఇవ్వదలచుకున్నవారు జుల్‌హిజ్జహ్ నెల వంక చూచిన తరువాత తమ గోళ్ళును, వెంట్రుకలను కత్తిరించరాదు. (అబూదావూద్, తిర్‌మిజి)

2. అల్లాహ్ ప్రవక్త (స) మదీనాలో ప్రతి సంవత్సరం ఖుర్‌బానీ ఇచ్చే వారు. రెండు మేక పోతులను జబహ్ చేసేవారు. ఒకటి తను, తన కుటుంబం తరుపున, మరొకటి తన



అనుచరసంఘంలోని పేదల తరుపున. ప్రవక్త (స) ప్రయాణ సందర్భంలో కూడా ఖుర్‌బానీ చేసేవారు. ప్రవక్త (స) అనుచరులు కూడా ఖుర్‌బానీ చేసేవారు. ఎందుకంటే ఖుర్‌బానీకి చాలా గొప్ప పుణ్యం లభిస్తుంది.

**3. అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :–** ప్రవక్త (స) ఇలా అయిష్టతను వ్యక్తంచేసారు. ఖుర్‌బానీ ఇచ్చే స్తోమత ఉండి కూడా ఖుర్‌బానీ ఇచ్చే ఉద్దేశం లేనివారు మాఈద్‌గాహ్‌కు కూడా రాకూడదు. (ఇబ్నెమాజ, హసన్)

**4. ఖుర్‌బానీ జంతువుకు పళ్ళు తప్పని సరిగా వచ్చి ఉండాలి :–** అయితే పొట్టేలు విషయంలో ఈ నిబంధన లేదు. అయితే పొట్టేలు కనీసం 8 లేక 10 మాసాలు నిండినదై ఉండాలి. అదేవిధంగా ఖుర్ బానీ జంతువు ఆరోగ్యంగా బలిసి, అందమైనదిగా ఉండాలి. ఖుర్‌బానీకి నాలుగు రకాల జంతువులు పనికిరావు. చెవులు చీల్చబడి ఉన్న జంతువు, అనారోగ్యంగా ఉన్న జంతువు, కుంటి జంతువు, బక్కచిక్కిన జంతువు. (అబూదావూద్).

అదేవిధంగా చెవులు సగం లేదా సగం కన్నా ఎక్కువగా చీల్చబడి ఉండరాదు. చెవులు కొంత భాగం మాత్రమే చీల్చబడి ఉంటే ఎలాంటి అభ్యంతరం లేదు ప్రవక్త (స) అనుచరులు ఖుర్‌బానీ జంతువును పెంచిబాగా మేపి ఆరోగ్యంగా తయారుచేసేవారు.

**5. ఒక వ్యక్తి ఎన్ని జంతువులు ఖుర్‌బానీ ఇవ్వాలి :–** అబూ అయ్యూబ్ అన్సారీ ఉల్లేఖన :– ప్రవక్త (స) కాలంలో ప్రవక్త అనుచరులు ఒక ఇంటి సభ్యులందరి తరుపున ఒక మేకను జబహ్ చేసేవారు. ప్రవక్త (స) కూడా తనూ, తన భార్యలందరి తరుపున ఒక మేకను మాత్రమే జబహ్ చేసారు. అయితే ఒక ప్రయాణంలో తన భార్యలందరి తరుపున ఒక ఆవును జబహ్ చేసిన సందర్భం కూడా ఉంది.

**తెలిసిన విషయం :–** ఏమిటంటే ఒక ఇంటి వారి తరుపున ఒక జంతువు లేక పెద్దజంతువులోని ఒక భాగం సరిపోతుంది. ఒక ఇల్లు అంటే భార్యాభర్తలు సంతానం ఒక వేళ ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ జంతువులను ఖుర్‌బానీ ఇవ్వదలచుకుంటే ఇవ్వవచ్చును. అతడికి అత్యధికంగా పుణ్యం లభిస్తుంది. మేక, మేక పోతు అయితే ఒక ఇంటి తరుపున, ఒక ఆవు, ఎద్దు అయితే ఏడుగురు పాల్గొన వచ్చును. అదేవిధంగా ఒంటెఖుర్బానీలో ఏడుగురు. కొన్ని ఉల్లేఖనల ప్రకారం పది మంది పాల్గొనచ్చును. ఆవు, ఒంటెలలో ఏడుగురూ పాల్గొనే అవసరం లేదు. ఒక్కరు, ఇద్దరు, ముగ్గురు ఎంతమంది అయినా ఖుర్‌బానీ ఇవ్వవచ్చును.

**6. ఖుర్బానీ జంతువును ఎవరు జబహ్ చేయాలి. ఎప్పుడు జబహ్ చేయాలి :-** ఖుర్బానీ ఇవ్వదలచుకున్న వ్యక్తి స్వయంగా తన చేతితో జబహ్ చేస్తే చాలా మంచిది. లేదా అతని తరుపున మరొకరు జబహ్ చేయవచ్చును. అయితే జబహ్ చేసినపుడు ఖుర్బానీ ఇచ్చేవారి తరుపున జబహ్ చేస్తున్నట్లు సంకల్పం చేసుకోవాలి. జబహ్ చేస్తున్నప్పుడు ఖిబ్లావైపు తిరిగి "బిస్మిల్లాహి అల్లాహు అక్బర్ అని పఠించి జబహ్ చేయాలి ఇంకా "అల్లాహుమ్మ మిన్క వలక అని కూడా పఠించవచ్చు. అయితే ముఖ్య విషయం ఏమిటంటే ఈదుల్ అజ్హా నమాజ్ తర్వాత నే ఖుర్బానీ చేయాలి. ఒకవేళ ఎవరైనా ఈదుల్ అజ్హా నమాజ్కు ముందు ఖుర్బానీ చేస్తే అది ఖుర్ బానీ అవదు.

**7. స్త్రీలు ఖుర్బానీ జంతువును జబహ్ చేయువచ్చునా?** స్త్రీలు ధర్మసమ్మతమైన ఏజంతువునైనా జబహ్ చేయువచ్చును. ఖుర్బానీ జంతువును కూడా జబహ్ చేయవచ్చును. అబూమూసా (ర) తన కుమార్తెలకు తమ చేతో ఖుర్బానీ జంతువును జబహ్ చేయమని ఆదేశించారు.

**8. ఏ జంతువు ఖుర్బానీ శ్రేష్టమైనది?** ప్రవక్త (స) మదీనాలో ఎల్లప్పుడూ మేక, మేక పోతులనే జబహ్ చేసేవారు. అయితే ఒక ప్రమాణ సందర్భంలో తన సతీమణుల తరుపున ఆవును జబహ్ చేసారు. అంతే కాక హజ్జతుల్ విదా సందర్భంగా 63 ఒంటెలు జబహ్ చేసారు. అందువల్ల ఎవరికి ఏది వీలయితే, ఎందులో ఇతరులకు ఎక్కువ లాభం ఉంటే దాన్నే జబహ్ చేయాలి.

**9. ఖుర్బానీ మాంసం ఎలా పంచిపెట్టాలి?** ఖుర్బానీ మాంసాన్ని పంచటాన్ని గురించి వివరాలేవీ హదీసుల్లో పేర్కొనబడలేదు. అయితే ప్రవక్త (స) అనుచరులు, ధార్మిక పండితులు ఈవాక్యం ఆధారంగా

فَكُلُوا مِنْهَا وَأَطْعِمُوا الْقَانِعَ وَالْمُعْتَرَّ

వాటిలో నుండి మీరూ తినండి యాచించనివారికి, యాచకులకు, అర్థించే వారికీ తినిపించండి. (అల్హజ్ - 36)

మాంసాన్ని మూడువంతులు చేయాలి ఒక వంతును తనకోసం, తన కుటుంబం కోసం, ఒక వంతును బంధుమిత్రుల కోసం, మూడవ వంతు పేదలు, అగత్య పరులకోసం కేటాయించాలి. ఒకవేళ ఎవరైనా కొంత మాత్రమే తాను ఉంచుకొని మిగిలిన భాగాన్నంతా దానం చేయాలనుకున్నా లేక అధికభాగం తాను ఉంచుకొని కొంతభాగాన్ని మాత్రమే దానం చేయాలనుకున్నా చేయవచ్చును.



**10. ఖుర్బానీ మాంసం ఎన్ని రోజుల వరకు తినవచ్చును?**
ప్రారంభంలో ప్రవక్త(స) ఖుర్బానీ మాంసాన్ని మూడు రోజుల తరువాత తినకూడదని ఆదేశించారు. కాని ఆతరువాత ఎన్ని రోజుల వరకైనా తినవచ్చుని అనుమతించారు. ఖుర్బానీ మాంసాన్ని ఎన్ని రోజులైనా నిల్వచేసుకొని తినవచ్చును. ప్రవక్త (స) అనుచరులు కూడా ఖుర్ బానీ మాంసాన్ని ఎండబెట్టి నిల్వచేసి వినియోగించేవారు. అయితే గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే ఖుర్బానీ మాంసంగానీ, చర్మంగానీ, ఇతరభాగాలుగానీ కసాయి వాడికి ప్రతి ఫలంగా ఇవ్వరాదు. అయితే వీటిని స్వయంగా. వినియోగించవచ్చు. కొందరు కసాయికి జంతువు జబహ్చేసి ముక్కలు కోసి ఇచ్చి దానికి బదులుగా దాని చర్మం తీసుకోమని ఒప్పందం కుదుర్చుకుంటారు. ఇది ఎంతమాత్రం ధర్మసమ్మతం కాదు. ఖుర్బానీ చర్మాన్ని విద్యాలయాలకు, అనాధ శరణాలయాలకు ఇవ్వవచ్చును లేదా నిరుపేదలకు ఇవ్వవచ్చును.

**11. ఖుర్బానీ మాంసాన్ని ముస్లిమేతరులకు ఇవ్వవచ్చునా?** అవునండి ఖుర్బానీ మాంసాన్ని ముస్లిమేతరులకు కూడా ఇవ్వవచ్చును. అయితే ముస్లిములను వదలి వారికి ఇవ్వరాదు.

**12. ఖుర్బానీకి బదులు జంతువు వెలను అవసరార్ధులకు ఇవ్వవచ్చునా?** ఒకవేళ మీరు ధనం ఇస్తే అది దానం అవుతుంది. ఖుర్బానీ అవదు ఖుర్బానీ ఫలితమూ దక్కదు. అది ఎంత పెద్ద మొత్తమైనా, ఇవ్వబడిన వాడు ఎంత బీదవాడైనా సరే.

**13. ఎన్ని రోజుల వరకు ఖుర్బానీ చేయువచ్చును?** జుల్హిజ్జహ్ 10వ తేదీ ఈదుల్ అజ్హా పండుగ నమాజు తరువాత నుండి జుల్హిజ్జహ్ 13వ తేదీ సూర్యా స్తమయం అవక ముందు వరకు ఖుర్బానీ ఇవ్వవచ్చును. అయితే మొదటి రోజే ఖుర్బానీ చేయటం శ్రేష్టమైనది. ఉత్తమమైనది.

**14. ఖుర్బానీ చేసేవారు జంతువును జబహ్ చేసినపుడు దాన్ని అరచేతితో తాకడం లేక దాన్ని నీరు త్రాపించడం అవసరమా?** రెండూ ఎంతమాత్రం అవసరం లేదు జంతువుకు ఎప్పుడు దాహం వేసినా నీరు త్రాపించాలి.

**15. జబహ్ చేయుడానికి నియమాలేవి?** కత్తిని బాగా పదును పట్టించాలి, ఖిబ్లావైపు తిరగాలి, దుఆ పఠించి జబహ్ చేయాలి. అయితే జంతువు ముందు కత్తిని పదును పట్టించరాదు. మరో జంతువును జబహ్ చేయనూరాదు.

**16. జంతువును జబహ్ చేయుటానికి, దాన్ని అదుపులో పెట్టటానికి ముస్లిమేతరుల సహాయం తీసుకోవచ్చా?** తీసుకోవచ్చు. అయితే జబహ్ చేసే వారు మాత్రం ముస్లిమయి ఉండాలి.

17. ఒక వేళ ఖుర్బానీ కోసం ఆరోగ్యంగా ఉన్న జంతువును కొని తరువాత ఆజంతువు అనారోగ్యానికి గురి అయినా, గాయాలపాలయినా దాన్నే జబహ్ చేయువచ్చునా? లేక దానికి బదులు మరోదాన్ని జబహ్ చేయులా? ఒకవేళ అది మరణిస్తే ఏంచేయాలి? మరోదాన్ని జబహ్‌చేయాలి స్థోమత లేని పక్షంలో మౌనం వహించాలి.

18. ఖుర్బానీ కొరకు ఒక జంతువు కొనడం జరిగింది. ఆతరువాత దానికంటే మంచి జంతువు పై దృష్టి పడింది. మొదటి జంతువును అమ్మివేసి రెండవ జంతువును కొనవచ్చునా? ఎంతమాత్రం కాదు సంకల్పం చేసుకున్న మొదటి జంతువునే జబహ్ చేయాలి.

19. ఒకవేళ ఎవరయినా ఒక జంతువు కొన్నారు ఖుర్బానీకి ముందే అది బిడ్డను కన్నది. బిడ్డను కూడా జబహ్ చేయాలా? అవును జంతువుతో పాటు దాని బిడ్డను కూడా జబహ్ చేయాలి.

20. అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ (స) తరుపున, మృతుల తరుపున ఖుర్బానీ చేయువచ్చునా? ఇది ఎంతమాత్రం ధర్మసమ్మతం కాదు. ఇస్లాం దీన్ని ఎంత మాత్రం అనుమతించలేదు. అబ్దుల్లాహ్ బిన్ ముబారక్ ఇలా అన్నారు. "మృతుల తరుపున ఖుర్బానీ లేదు. అది దానం అవుతుంది ఒకవేళ ఎవరైనా మృతుల తరుపున ఖుర్బానీ చేస్తే ఆ మాంసాన్ని తినరాదు. మాంసాన్నంతా పేదలకు పంచిపెట్టాలి.

## హదీసు వెలుగులో పండుగ నమాజ పద్దతి, నియమాలు, జుల్‌హిజ్జహ్ దినాలలో తక్ బీర్లు మొదలైన విషయాలు

1. పండుగనాడు తలంటు స్నానం చేయటం అభిలషనీయం.
2. మంచి దుస్తులు ధరించాలి.
3. పండుగ నమాజు త్వరగా చదువుకోవాలి.
4. ఈద్‌గాహ్‌కు ఏమీ తినకుండా వెళ్ళటం, వచ్చిన తరువాత ముందుగా ఖుర్బానీ మాంసం తినటం ఉత్తమం. ఒకవేళ ఎవరైనా ఏదైనా తిని ఈద్‌గాహ్‌కు వెళితే అపరాధమేమీ కాదు.
5. సాధ్యమైనంత వరకు విశాలమైదానంలో పండుగ నమాజు చదవాలి. ఒకవేళ విశాలమైన మైదానం లభించని పక్షంలో వర్షం మొదలైన కారణల వల్ల ఎక్కడైనా పండుగ నమాజు ఆచరించ వచ్చును. అయితే ఇతరుల భూమిపై వారి అనుమతి లేకుండా నమాజు చేయరాదు.



6. ముసలివారు, మధ్యవయస్సుగలవారు, యుక్త వయస్కులు, బాలింతలు పరిశుద్ధులు, అపరిశుద్ధులు అన్నిరకాలకు చెందిన స్త్రీలు ఈద్‌గాహ్ వెళ్ళాలి. బహిష్టు, ప్రసవ రక్తస్రావ పరిస్థితుల్లో ఉన్నవారు మాత్రం కేవలం ఖుత్‌బ (ప్రసంగం) వింటారు.
దుఆలలో పాల్గొంటారు. నమాజ్ చదవరు. స్త్రీలు అలంకరణలు చేసుకొని సుగంధ పరిమళాలను పూసు కొని, విచ్చల విడిగా ఈద్‌గాహ్‌కు వెళ్ళరాదు. సాధరణ దుస్తుల్లో, సుగంధ పరిమళాలు పులుముకోకుండా, పరదా సౌలభ్యంలో, పువ్వులు పెట్టు కోకుండా ఎందుకంటే వెంట్రుకలను కప్పటం కూడా తప్పని సరే ఈద్‌గాహ్‌కు వెళ్ళాలి.

7. ఈద్‌గాహ్ వెళ్తున్నప్పుడు, ఈద్‌గాహ్‌లో కూర్చొని తక్‌బీర్లు పఠిస్తూఉండాలి. నమాజ్ సమయం అయితే తక్ బీర్లు పఠించడం ఆపివేయాలి. తక్ బీర్లు కొంత బిగ్గరగా పలకాలి. స్త్రీలు కొడా తక్ బీర్లు పఠిస్తూ ఉండాలి, అయితే వారి శబ్దం పురుషులకు వినబడరాదు.

8. అదేవిధంగా అరఫహ్‌దినం ఉదయం నుండి జుల్‌హిజ్జహ్ 13వ తేది అస్ర్ సమయం వరకు అత్యధికంగా తక్‌బీర్లు పఠిస్తూ ఉండాలి. కేవలం విధి (ఫర్జ్) నమాజుల తర్వాతనే తక్ బీర్లు పఠించడం ధర్మసమ్మతం కాదు. అయితే విధినమాజల తర్వాత కూడా తక్‌బీర్లు పఠించవచ్చును. తక్‌బీర్ పదాలు అనేక విధాలుగా ఉన్నాయి. ఇవన్నీ ప్రవక్త (స)-అనుచరుల ఆచరణే ప్రవక్త (స) వీటిని గురించి ప్రత్యేకంగా ఆదేశించలేదు. క్రింద పేర్కొన్న తక్‌బీర్లను లేదా వీటిలో ఏ ఒక్కదాన్నయినా పఠించవచ్చును.

(الله أكبر الله أكبر الله أكبر كبيرا)

**1. అల్లాహు అక్బర్ - అల్లాహు అక్బర్ - అల్లాహు అక్బర్ - క బీరా**

اَللهُ اَكْبَرُ اَللهُ اَكْبَرُ
لَا اِلٰـهَ اِلَّا اللهُ وَاللهُ اَكْبَرُ اَللهُ اَكْبَرُ
وَلِلّٰهِ الْحَمْدُ

**2. అల్లాహు అక్బర్ - అల్లాహు అక్బర్ - లాయిలాహ ఇల్లల్లాహు - వల్లాహు అక్బర్ - అల్లాహు అక్బర్ - వలిల్లాహిల్ హమ్‌ద్.**

9. పండగ నమాజు సున్నతె ము అక్కదహ్. ఇది రెండు రకాతులు. మొదటి రకాతులో తక్ బీరె తహ్రీమ తరువాత 7 అదనపు తక్బీర్లు పలకాలి. మొదటి రకాతులో సూరహ్ ఫాతిహ్ తర్వాత సూరహ్ ఆలా పఠించాలి. రెండవరకాతులో 5 అదనపుతక్బీర్లు పలికి ఆతరువాత సూరహ్ ఫాతిహ్, సూరహ్ గాషియహ్ పఠించాలి.

10. ప్రవక్త (స) అనుచరులు పండుగ సందర్భంగా ముసాఫహ్ (కరచాలనం) చేసి

مصافحہ کرتے اور تقبل اللہ منا ومنکم

## తఖబ్బలల్లాహు మిన్నా వమిన్‌కుమ్

అల్లాహ్ మనందరి సత్కార్యాలు స్వీకరించుగాక ! అని పలికేవారు.

11. ఈద్‌గాహ్‌కు ఒక దారిన వెళ్ళి మరోదారిన తిరిగి రావటం ప్రవక్త (స) సాంప్రదాయం.

12. పండుగ (ఈద్) ప్రార్థనల, సంతోషాల దినం, ఈదినం ఉపవాసం ఉండరాదు. పిల్లలు, స్త్రీలు ధర్మ సమ్మతమైన ఆటపాటల్లో పాల్గొన వచ్చు.

**మౌలానా అనీసుర్రహ్మాన్ ఆజమీ. ఉమరీ, మదనీ.**

★★★★★★★